# 47. కానమ పుల్ల నాయనారు

కానమ పుల్లనాయనారు చరిత్ర కొంతవఱకు కాలియనాయనారు చరిత్రను పోలివుంటుంది.

కానమ పుల్లనాయనారు తిరుక్కువేలూరులోని భాగ్యవంతుడు. ఈయన మహా శివ భక్తుడు. తన భాగ్యమును శివుని సేవలోనే ఉపయోగించాలని తలచేవాడు. నిరతిశయ భక్తితో శివాలయాల్లోజ్యోతులను వెలగించుచు పరమశివుని కీర్తిస్తూ ఉండేవాడు. పరమశివుడు ఈయన భక్తి ప్రపత్తిని అందరకు తెలియ పరచాలనుకున్నాడు.

శివ సంకల్పముతో నాయనారు ఆస్తి హరించి పోయింది. నాయనారు చిదంబరము చేరాడు. అక్కడి తనకు మిగిలిన ఆస్తులను అమ్ముచు ఆ వచ్చిన ధనముతో తన దీప సేవ కొనసాగించాడు. ఈ కాస్త డబ్బుకూడా కరిగిపోయింది. గడ్డికోసి ఆ గడ్డిని అమ్మి ఆ డబ్బుతో దేవునికి నేతి దీపారాధన చేయుటకు పూనుకున్నాడు. గడ్డి కోసే పని చేస్తున్నందుకు కానంపూల్ అనే పేరుతో నాయనారును పిలిచేవారు. ఒకరోజున ఆ గడ్డి కూడా అమ్మలేక పోయాడు. అయినా తన నిష్ఠ నుండి తొలగిపోలేదు. అయినా దీపారాధన విరమించటం ఇష్టం లేక తన తలవెండ్రుకలనే పరచి వాటితో దీపారాధన చేయబోయాడు. పరమశివుడు తన భక్తుని రక్షించటానికి వెంటనే ప్రత్యక్షమయి అతనిని సేదదీర్చి ముక్తిని ప్రసాదించాడు.